వేంకటాచలము, తురగా

భావనారాయణ శతకము

గుంటూరు, 1911

Record no. 318

Vēṅkaṭācalamu, Turagā

Bhāvanārāyaṇa śatakamu

Guṇṭūru, 1911

Record no. 318

Bibliographic Record Target

వేంకటాచలము, తురగా.

భావనారాయణ శతకము / ఇది తురగా వేంకటాచలము గారిచే రచింపఁబడినది.- గుంటూరు : కే. బి. కృష్ణారావు, 1911.

ii, iii, 23 p. ;17 cm.

Record no. 318

Vēṅkaṭācalamu, Turagā.

Bhāvanārāyaṇa śatakamu / idi Turagā Vēṅkaṭācalamu gāricē racimpam̐baḍinadi.- Guṇṭūru : Kē. Bi. Kr̥ṣṇārāvu, 1911.

ii, iii, 23 p. ;17 cm.

Record no. 318

SREE

BHAVANARAYANA SATHAKAM.

BY

TURAGA VENKATACHELAM, B.A.,

Author of Sarojini. Malathi Vasantham &c.

FIRST EDITION 500 COPIE .

PRINTED BY K. B. KRISTNA RAO,

AT THE VANI PRESS, GUNTUR.

1911.

శ్రీ

భావనారాయణ శతకము.

ఇది

తురగా వేంకటాచలము పంతులు, బి. యే., గారిచే

రచింపఁబడి

కే. బి. కృష్ణారావుచే

గుంటూరు

వాణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1911.

వెల రు 0-1-0.

ఉపోద్ఘాతము.

ఆర్యులారా,

శ్రీ పొన్నూరి భావనారాయణక్షేత్రమాహాత్మ్య మాంధ్రీకరించుటకు శ్రీ తురగా వెంకటాచలము బియేగారు శ్రీ భావనారాయణస్వామివారి ధర్మకర్త్రిగారగు రాజా వాసిరెడ్డి వేంకటలక్ష్మీనరసమాంబా రాజ్ఞీ బహద్దర్ మన్నెసుల్తానుగారిచేఁ బ్రార్థితులై, యాయాంధ్రీకరణంబునందు నేబదిపద్యములను మాత్రమే రచియించిరి. పిమ్మట శ్రీ బియేగారు తమశరీర మారోగ్యశూన్యంబగుడు నిక్కార్యము నెరవేరదని యెంచి కాఁబోలు నెటులైన శ్రీ భావనారాయణస్వామివిషయక గ్రంథరచనచేఁ దమజన్మను సార్థకముగావింప నెంచి యీభావనారాయణ శతకమును కొన్నికీర్తనలను వ్రాసిరని తోఁచుచున్నది. దీనిలోని కొన్నిపద్యములవలన శ్రీ బియేగారు రోగబాధచే మిగుల నాయాసపడుచున్న సమయముననే యైహికాముష్మికసాధనముగున ట్లీగ్రంథమును రచించిరని కన్పట్టుచున్నది.

వీరిపుస్తకమును చిత్తువ్రాతలోనుండి తొలఁగించి శుద్ధప్రతిగా వ్రాయునంతటి యవకాశములేకయే బియేగారు స్వర్గమలంకరించిరి గాన, దానిని సరిచేయుభారము నాయందుంచఁ

బడెను. నేనుం జిత్తును సాఫుఁజేసితినిగాని వారిప్రయోగములందు నూటఁదొంబదితొమ్మిదిపాళ్లుమార్చలేదు. వారి ప్రప్రయోగములను బహుగ్రంథద్రష్టలగు చదువరులే సమన్వయించికొందురుగాత.

ఇట్లు భవద్విధేయమిత్రము,

శతావధాని, కాశీ కృష్ణాచార్యులు.

పీఠిక

శ్రీ హిజ్ యెక్సలెన్సి సర్ ఆర్థర్ లాలీ ప్రభువుగారు 1908 సం॥రం డిశంబరు నెలలో గుంటూరుపట్టణమునకు విచ్చేసినప్పుడు తదాగమన గౌరవసూచకముగా నప్పటి మండలాధికారియగు శ్రీ బ్రాడీదొరవారిచే స్వర్ణపతకము బహుమానమందిన రాజమహేంద్రవర పురనివాసియు నస్మచ్ఛ్రేయోభిలాషియుఁ గవివర్యుండును నగు బ్ర॥ మ॥ శ్రీ॥ వడ్డాది సుబ్బారాయనిగారికిబలె నాకును గౌరవము జరుపఁబడమికి నిరుత్సాహము నొందిన యస్మత్పరమాప్తుండును న్యాయవాదియు గుంటూరు వాస్తవ్యుండును నగు మహారాజశ్రీ న్యాపతి హనుమంతరావు పంతులువారి యమితప్రోత్సాహ మీగ్రంథము వెలువడుటకు ముఖ్యకారణమయ్యె. పైఁజెప్పిన బ్రాడీదొరగారి బహుమానసభావసానముననె నాచే దైవవిషయక గ్రంథమొకటి నిర్మింపఁజేయఁదలంచి తరుణముననే పంతులుగారు తమయభిప్రాయమును నాకు వెలిపుచ్చిరిగాని సాధనాభావముచేతను మఱికొన్ని కారణములచేతను నీవిషయమం దెంత ప్రోత్సాహము వారికున్నను గ్రంథప్రారంభమునకె యొకసంవత్సరము పైవరకు వలనుపడినదికాదు. పంతులవారు బాపట్లతాలూకా పొన్నూరునందు వేంచేసియున్న శ్రీ భావనారాయణస్వామి దేవస్థాన ధర్మకర్తలును పారమార్థికచింతగలవారును మాన్య

లును నగు శ్రీరాజా వాశిరెడ్డి వెంకటలక్ష్మీనరసమాంబారాజ్ఞిగారికి నేతత్కార్యనిర్వాహకమునఁ బ్రతినిధులుగా నుండుటం జేసి తద్దేవస్థాన స్థలపురాణమునకు నాంధ్రీకరణము భావనారాయణశతకమును గీర్తనలును నాచేఁ జేయింపదలంచి సరసమతులగు శ్రీరాజ్ఞీగారి యంగీకారపత్రికను జాలకాలముక్రిందటనే పడసియున్నను స్థలపురాణమాతృక యలభ్యమగుటం జేసి పెక్కుమాసము లట్లుగడచిపోయెను. ఈమధ్యకాలములో నాకును శ్రీరాజ్ఞిసోదరులును ప్రాబేషనరీ డిప్యూటి తహశ్శీలుదారుగారును నగు శ్రీ చిరుమామిళ్ళ లక్ష్మీనారాయణప్రసాదము బియేగారికిని గాకతాళన్యాయముగా గుంటూరుపురమున దైవప్రేరణమున లభించిన పరిచయస్నేహఫలముగా వారు నాచే వ్రాయించి ముద్రింపించిన శ్రీ సరోజినీనాటకమును గన్నులారఁజూచియానందించినతోడనె పంతులవారికిని శ్రీరాజ్ఞిగారికిని వారి జ్యేష్ఠసోదరులును భగవద్భక్తులునగు శ్రీ చిరుమామిళ్ళ భానుప్రసాదముగారికిని శ్రీ భావనారాయణ స్థలపురాణము నాచే నాంధ్రీకరణముచేయింపవలయునను కుతూహలమినుమడించెను. తత్కార్యనిర్వహణార్థమై శ్రీపంతులవారు గడచిన ఫాల్గుణమాసమునం దొకశుభదినమున నన్ను కొరిశెపాడు వనభవనంబుననున్న శ్రీరాజ్ఞిగారి దర్శనమునకు సగౌరవముగాఁ దోడ్కొనిపోయి యస్మత్కృతగ్రంథములనుండి కొన్నిపద్యములను నాచే వారికి వినిపింపఁజేసి యామోదముకలిగించి శ్రీ భావనారాయణ స్థలపురాణాంధ్రీకరణశతకములను గీర్తనలును చేయుడని వారిచే నన్నుఁగోరఁగాఁజేసి వారి సోదర

రత్నమగు భానుప్రసాదముగారిచే సకర్పూరతాంబూలము నిప్పించిరి. శ్రీపంతులవారి యాద్యవాంఛాంకూరమునకు వారె యిట్లు దోహదముకల్పించుకొని కట్టకడకు ఫలములు నాచేబండింపఁజేయించిరి. ఇప్పుడు నేను బ్రపంచానుభవమునకు వ్యాప్తముజేయఁ బ్రచురింపఁదలఁచిన పద్యఫలములు స్వాదనీయములో తిక్తములో యామ్లములో పఠనానుభవశాలురే విశదీకరింప వలసియున్నది.

తురగా వేంకటాచలము,

గ్రంథకర్త.

ఇట్టి పుణ్యక్షేత్ర సంబంధమగు నీ గ్రంథరచనానంతరము నాపరమమిత్రులగు నీ వేంకటాచలం పంతులుగారు పరమపదము జెందినందున అముద్రితస్థితియందుండిన నిది ప్రపంచమునకంత ప్రయోజనకారిగ నుండఁజాలదను తలంపుచే దీనినిముద్రణము జేయించి ప్రచురపరచితిని.

గుంటూరు. చిరుమామిళ్ళ నారాయణప్రసాద్, బి.యే,

ప్రో॥ డి॥ తహశ్శీల్దారు.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

భావనారాయణ శతకము.

శా॥ శ్రీశృంగారవిభాసితాంగ నిరతక్షేమంకరాపాంగ మో
క్షాశాపాశనిబద్ధభక్తజనతాహర్షప్రదా తుంగభ
ద్రాశైవాలవతీతటీ విరచితోద్యత్సౌఖ్యసంపాదకా!
యీశా! స్వర్ణపురీనివాస! గుణరాశీ! భావనారాయణా! ౧

మ. భవదానందసురూపవిగ్రహ మనల్పప్రీతిఁ బొన్నూరఁ జ
క్షువులం గాంచిన నాఁటఁగోలె మనమస్తోకాచ్ఛభక్తిన్నినున్
జవులూరించెడుఁ బద్యరత్నముల నిచ్చల్వర్ణనల్సేయ భా
గ్యవిశేషంబును బొందఁగోరెదు ననంతా భావనారాయణా. ౨

మ. కవితాచాతురి సున్న పూజ్యము లలంకారాది సద్గ్రంథవ
స్తువిధానంబులు సంస్కృతాంధ్రరచనల్ శూన్యంబు లోకానుభూ
తినిచారింపఁగ నాస్తినా కెటుసాధింతు న్మదుద్దిష్టముల్
భవసత్కృష్టకృపాప్తి లేనియెడ దేవా భావనారాయణా. 3

మ. సుడిగాలుల్వడిపీవఁ దాడిపొడవున్నాచించుకల్లోలముల్
నడిమింటిన్గొనికూలదుర్భయ నిదానంబైన సంద్రంబునన్
గడుభీతింజను నావఁబోలె నతిదుఃఖవ్యాప్తవౌ సంసృతిన్
నడతున్ నన్నెటు గాచెదో గద యనన్తా భావనారాయణా. ౪

మ. దొరలన్ లెంకలదాతలర్థులను సాధుశ్రేణిదుర్మార్గులన్
స్ఫురదాకారుల రూపహీనులను జ్ఞానుల్మూర్ఖుల న్నీవిలా
సరుచిం జిత్రపుఁ దోలుబొమ్మలుగ నిచ్చల్సేసియాడింతు న
వ్వరశోన్నాటకసూత్రధారిఁబలె దేవా భావనారాయణా. ౫

మ. కనులంజూడఁగరావటంచునిను నజ్ఞానావృతుల్నాస్తియం
చనఁగాఁజూతురు హేమకశ్యపుని సాక్ష్యంబొక్కటేచాలదే
యనఘా, దీనికి సూక్ష్మవస్తువులయందైనం గనంజాలు నీ
యునికిన్ స్థూలశరీరులేలగనరోకో భావనారాయణా. ౬

మ. శిలయందుండునె దారువందుఁగలఁడే చిజ్జ్యోతినారాయణుం
డలతామ్రంబునవెల్గునే యనుచు శుద్ధాజ్ఞానతంబల్కు ప
ల్కుల నాలించినఁ గర్ణశూలములటుల్దోఁచుంగదా విగ్రహం
బులెగా నిశ్చలబుద్ధిఁగూర్చుకరణంబుల్ భావనారాయణా. ౭

మ. ఘటమందున్మఠమందు గోపురమునం గాన్పించి యాకాశమొ
క్కటె భిన్నాభిధలొందునట్లె మతిసంకల్పంబునం దేహసం
ఘటితంబై పరమాత్మయాకృతుల లెక్కల్లేక తాఁదాల్చియు
త్కటనామంబులు పెక్కులొందెడునుగాదా భావనారాయణా. ౮

శా. నీరూపంచుభజించి యుక్తవిధుల న్నీకర్చనల్సల్పి చే
తోరాజీవమునందు భక్తినిను సంతోషంబుతోనిల్పి యా
త్మారామున్గనఁజాలు భక్తునికి దివ్యానందకళ్యాణశో
భారమ్యంబగు జ్యోతికన్పడదె దేవా భావనారాయణా. ౯

మ. తనబిడ్డల్ స్వకదత్తభక్ష్యముల నాస్థంజేతికందీయఁగా
జనకుండుల్లసమంది వానిమఱల న్సంతృప్తిఁబుత్రాళికే

తినుమంచున్దయసేయునట్టు లతిభక్తిన్నీకు నర్పించునీ
ధనముల్మాకెయొసంగెదర్మిలి ననన్తా భావనారాయణా ౧౦

మ. గుడిధానుష్కుఁడు నిల్వనోపునె మొదలొక్కన్నాళ్లు తాదేనినో
స్థిరలక్ష్యంబునవన్ ఘటించుకొని దృష్టింబెట్టుకోకున్న న
క్షరశూన్యుండు పఠింపఁగాఁగలఁడె సద్గ్రంథంబునీరూపము
సరణిన్నిన్గనఁజేయుసాధనము శ్రీశా భావనారాయణా. ౧౧

శా. ఆకాశంబనుకప్పుకప్పితివి బ్రహ్మాండంబునీయింటికిన్
జీకట్లంతటఁబర్వనెల్లెడల వానింబాపనాకప్పులోన్
వీకన్నిస్తులకాచఖండచయము న్నిర్మించినావోయనన్
నాకుందోఁచెడు సూర్యచంద్రభములన్నా భావనారాయణా. ౧౨

మ. పొరపాటుల్గనలేము నీసృజనలోఁ బూర్వాపరంబుల్ సమా
నరహిన్ సాగురసాలవృక్షమునకెన్నన్ దత్ఫలశ్రేణియే
పెరుగున్గాని మఱొండుగల్గునొకో యుర్వీజంబు వెన్కన్నట్లో
త్కరముల్మందునుగల్గునే భువి ననన్తా భావనారాయణా. ౧౩

మ. దళమందున్విడు నీసెయిసైను మధ్యస్థానముల్సాటిగాఁ
గొలతన్గొల్చుచుఁదీర్చినట్లెసఁగు నాపత్రెండుమూఁడెన్నిరె
మ్మలయందన్వలె నన్నియేపడము నీమాయావిలాసాళికే
వలనన్ వ్యత్యయమింతలేదుగద దేవా భావనారాయణా. ౧౪

మ. కడుపుందీపికి సాటిలేదుగద లోకంబందునోతండ్రి నీ
బుడుతల్ దైన్యపరీతులైన నదిసమ్మోదంబు నీకెట్లగున్
జడతంబల్కినఁ గొందఱట్టులు మనస్తాపంబుచేదండ్రిదా
నడరింపన్నిరసించు పుత్రకులులేరా భావనారాయణా. ౧౫

శా. నిన్నుంబోలెను సద్గురుండు పితయున్ నిర్ణేతయున్ రాజునా
పన్నత్రాణుఁడు నాత్మబంధువుఁడు సంభావ్యుండు జ్ఞానైక సం
పన్నుండున్ గృతకృత్యుఁ డూర్జితదయావారాశి యీవిశ్వము
దున్నాఁడా ననుఁగన్న తండ్రి నతబంధూ భావనారాయణా. ౧౬

మ. తనుదండింపఁగ మాతతండ్రియొడి కాస్థన్ బాలుబిడ్డండు తన్
జనకుండేయదలించినన్ బెదరి యాసన్ మాతనుంజేరునిన్
గనలంజేసిన నన్నుఁడొండుఁగలఁడే కాదంచుఁ బ్రోవంగఁ జెం
డిన రక్షించిన నీవెదిక్కుగద తండ్రీ భావనారాయణా. ౧౭

మ. పురుషార్థంబులలోన శాశ్వతము నాఁ బొల్పారు మోక్షంబు; సు
స్థిరమా దానిఁ ద్యజించి యేమికత నో చిత్తంబు శేషత్రయిన్
స్థిరమంచున్ దలపోసి దాని సెసదా చెందంగ యత్నించు మనీ
షాగపాటున్ గరుణించి దిద్దవె స్వయంభూ! భావనారాయణా. ౧౮

మ. అనఘా కాంతిసమావృతంబుగద బాహ్యవ్యాప్తలోకంబు నా
కనుదమ్ముల్ వీక్షింపఁజేయుతరి విజ్ఞానాభ నా కెట్లు సం
జననంబయ్యెడు జ్ఞాననేత్రము భవత్స్వాధీనమైయుండఁగా
నినుఁ బ్రార్థించెదఁ దెల్వికన్నొసఁగఁ దండ్రీ భావనారాయణా. ౧౯

మ. అపచారంబులు నీదు భక్తులకుఁ జేయన్ మూర్ఖులే రేని యున్
గుపితత్వంబున వారిఁ జెండెదవు నీకున్ భక్తులెన్నేనిఁ దా
మపచారంబులొనర్చినన్ నగవుతో హాపణంబుతోఁ గొందువా
ర్యపితా, యాశ్రితపక్షపాతివిగదయ్యా భావనారాయణా. ౨౦

మ. జలశుష్కంబయి సన్నగిల్లు బిదపన్ సాంద్రంబుగా వాహినుల్
చలదుత్తుంగతరంగసంకలితమై సంపూర్ణతన్ గ్రాలున

ట్టులు పూర్వార్జితకర్మముల్ తఱుఁగఁబుట్టున్ బ్రాణికెందేని ని
ర్మలనాత్మప్రతిభావికాసమఘదూరా భావనారాయణా. ౨౧

మ. ఒకచోఁ గొన్ని విచిత్రముల్ మఱొకచో నుల్లాసతన్ గొన్నియున్
బ్రకటించున్గద యైంద్రజాలికుఁడు సభ్యజ్ఞానముంబట్టి యీ
వొక దేశంబునఁ గొన్ని వస్తువులు వేఱొక్కండు దేశంబునం
దొకకొన్నిన్ జనిఁబట్టికూర్చదవుకాదో భావనారాయణా. ౨౨

శా. ప్రాణుల్ త్వత్కరుణాతిరేకమున జీవంబొప్పుటల్ సత్యమే
యైనన్ మాంత్రికులంచు వైద్యులని వస్త్రాహారసంధాతలం
చోనిత్యాన్నవరప్రదాత జగమందొక్కొక్కనిం జూపి నీ
వానందంబున నుందువంతటను దేవా భావనారాయణా. ౨౩

మ. అసితంబౌ పృథివిన్ విచిత్రకరణోపాయప్రతానంబుచే
నసదౌ భంగినిమార్చి స్వచ్ఛమగు వజ్రాకారమందొప్పున
ట్లుసకృద్జ్ఞానవిరాగభక్తినియమవ్యాపారతన్ దుష్టమా
నసముల్ నిర్మలమై వెలింగెడు ననంతా భావనారాయణా. ౨౪

మ. ముకురంబుందిలకించువారికి కదా మోమందునన్నల్గు దో
షకళంకంబులు గానుపించుట, భవత్సామీప్యమున్ జేరువా
రికె కాదా స్వగతాఘజాలములవారిన్ దోచుట త్రండ్రి మా
మక లోపాళి గ్రహింప నిన్నుగనని మ్మా భావనారాయణా. ౨౫

మ. సలిలంబద్భుతవాహినీగతము నాశ్చర్యంబుగా భూమిలో
పలిమార్గంబుల నింటిబావికిని బోవంజేయునట్టుల్ భవ
త్కలితానందరసంబు భక్తిగుణమార్గశ్రేణి చేఁదెచ్చి భ
క్తులు నిత్యంబును గ్రోలుచుంద్రు బుధబంధూ భావనారాయణా. ౨౬

మ. నినుఁ జెన్నొందు సమర్చనట్టి సుజనుల్ నీయంత సన్మూర్తిఁ గా
ననఘా, చేయుదు రంచు సేవిని భవద్వ్యాపారలీలారతిన్
దినము న్నేగడుపంగఁ జూడ మతి దానిన్ విఘ్నముం జేయు త్రో
వనె యెల్లప్పుడుఁ జూచుచుండుఁగద దేవా భావనారాయణా. ౨౭

మ. ఎవరున్నారిక నిన్నుఁ బ్రోచుటకు నే నేకాదెదిక్కంచుఁ బ్రా
భవమున్బూని యగమ్యదేశములఁ గన్పాపఘ్నస్నాని రూ
పవిలాసంబున దాల్చి బిగ్గఱఁగఁ బిల్వన్ మాఱుమాటాడకే
యవమానంబును నాకుఁ జేయఁ దగునయ్యా భావనారాయణా. ౨౮

మ. సుకముం బొందెడు వేళఁ గూడ నకటా సుంతైన మార్గణంబు మా
మకచిత్తంబున నుండ నోపదు మహాత్మా భావిసంప్రాప్యదుః
ఖకరాళద్విపిదంష్ట్రిలాసఁ దను భ్రమింగంజూచు నవ్వేళఁ బ్రా
పకమేమంచును నిప్పుడే వెఱచు దేవా భావనారాయణా. ౨౯

శా. బీజంబుల్ధర నాటినావు పిదపన్ వృష్టిన్ సకాలంబులో
రాజిల్లన్ దయచేసినావు దయివారం దేజము న్వాయువా
పైఁ జక్కంగను గూర్చినావు ఫలముల్ భక్షింపమా తోడ ని
ర్వ్యాజానందతఁ జెప్పినావుగద దేవా భావనారాయణా. 3౦

శా. నీకారుణ్యముఁ గోరి భక్తులెపుడున్ వేధింపనీయందఱున్
రాకుండన్గలశాబ్ధిలోన గరళోగ్రవ్యాళతల్పంబునన్
జోకన్నిద్దుర వోయిన న్విడుతురే శోధించి నిన్బిల్వఁగా
రాకున్నావె గజేంద్రుఁ బ్రోవ నఘదూరా భావనారాయణా. 3౧

మ. చిలువన్ బట్టి విసంపుఁ గోఱలను మున్ఛేదించి నాగస్వరం
బుల నుల్లాసము మించి సర్పగుఁ డహంబున్ దానినాడించు నో

జలసత్త్వేమను ద్వేషరాగ మదమాత్సర్యంబులం ద్రెంపి ని
చ్చలు నానందతఁ దేల్పవేనను రమేశా భావనారాయణా. 3౨

శా. స్నానంబాడ ముదంబు గొల్పు నదిలోనన్ డిగ్గి యోలాడఁ బా
తీవ్రగ్రాహములందు స్నాతఁ గని ధాటిన్ నేగుచు న్మ్రింగు న
ట్లే నీపూత మెఱుంగు సంసృతిసుఖం బేకోరరాగాదుల
య్యా నన్బట్టెడు బాధఁ బాపవె మహాత్మా భావనారాయణా. 33

మ. ఘనకార్యాతురతం దనూజుఁడు వియోగంబొంది పెక్కేండ్లకున్
జనకున్ జూడఁ బరస్పరంబుగను లన్ జాఱు నవోష్ణాంబువుల్
గననౌ దుఃఖము ముందు సంతసము వెన్కన్ దోఁచు నే నాఁటికే
న్నినుఁ జూడన్మనకట్టులే జరగుఁ దండ్రీ భావనారాయణా. 3౪

మ. ఎలనవ్వుల్ మృదుభాషణల్ సుమతనూ హేమాభవాల్యాపులన్
జిలుగుం బయ్యెద సోగకుంతలములున్ జెన్నారశంపాంగి పెన్
వలపుం జిల్కుటఁ జూచి మైమఱచి యానాతిన్ గనన్ గోరు దు
ర్బలుఁ డెట్టుల్ గననేర్చు నిన్ను నఘదూరా భావనారాయణా. 3౫

మ. కనకంపుంగను లెన్నొ చూపఱకలంకారంబు గాఁ దాల్చి మే
దిని కాసైనను సోపయోగమున కాప్తిన్ దీయ నట్లే జడుల్
ధనమార్జించి రవంతయున్ దినక నిద్రాభుక్తులన్ మాని దా
నినిఁ బోషింతురు లోభ మెట్టిదియొ తండ్రీ భావనారాయణా. 3౬

మ. అతిశాంతాత్ములు జ్ఞానవంతులని ప్రఖ్యాతిన్ ధరం గాంచి దు
ర్మతిస్వాన్యాంతరముల్ గణింపక మహారౌద్రంబునన్ క్రోధముల్
వెతఁ గల్పింతు రొకప్పుడన్యులకుఁ దాల్మిన్ జ్ఞానమున్ వీడి యీ
పతితుల్ నీకృపఁ గాంచుటెట్టులిక దేవా భావనారాయణా. 3౭

శా. హీనుం డాత్మమహాధికారి యని తా నెంచున్ మహాజ్ఞానినిన్
హీనుంగాఁ దలపోయు నైజమగు ప్రీఁ నిన్ వీడి మానాభిమా
నానూనావగుణంబు లందగిలి యేపాయమ్మదోన్మత్తతన్
దేనం గల్గెడు నీమదం బెఱుఁగఁ దండ్రీ భావనారాయణా. ౩౮

మ. తనబాగోగులఁ జూపువానిఁ గని క్రోధంబొంది యవ్వానినిన్
గన నిష్టంబొకయింత లేక యకృతజ్ఞత్వంబునన్ సంహరిం
చు నుపాయంబుఁ దలంచి కీడొనరుచున్ సూరుల్ప్రబోధించినన్
వినఁ డొక్కండతిక్రూరచిత్తుఁడయి తండ్రీ భావనారాయణా. ౩౯

శా. కామించన్ మది శక్తిమీఱిన ఫలాఘుం బిష్టసంసిద్ధికై
ప్రేమించున్ జడుఁ డల్పమానవుల నర్పించున్ ధనవ్రాతముల్
స్వామీ తుచ్ఛసుఖార్థసంఘటనకై సల్పున్ దురాలోచనల్
కామార్థం బెటు నిన్నుఁ గాంచు నకలంకా భావనారాయణా. ౪౦

మ. ఖరశార్దూలనిశాతదంష్ట్రికలకుం గా దుర్జనవ్రాతమున్
హరిణశ్రేణికి నీదుశాసనములయ్యా జ్ఞానసంపన్నమా
నరసంఘంబను చాతకావళికి నెన్నన్ బూర్ణరాకానిశా
కరబింబోద్గమచంద్రికానికర మౌఁగా భావనారాయణా. ౪౧

మ. అమలబ్రహ్మములీలమై మలినమాయాలోకసంసర్గతన్
విమలత్వంబు దొలంగి కొంతపడికిన్ విజ్ఞానసత్వంబుచే
నమలత్వమ్మను గాంచెడున్ వివిధచిత్రాన్వీతమౌ శుద్ధవ
స్త్రము రంగుల్ దొలఁగింపఁ దెల్లఁబడ లేదా భావనారాయణా. ౪౨

మ. నృపపుత్రుం డొకఁ డల్పమైత్రికతనన్ నింద్యప్రచారాత్ముఁడై
త్రపయుం గీర్తిఘనంబు వీడి తుది దా తన్ జేరి యాచించుచు

న్నపరుండౌ పరమాత్మపుత్రుఁడగు జీవుం డామనస్సంగతిన్
జపలుండై నిరుఁ జేరుఁ గట్టకడకీశా భావనారాయణా. ౪౩

మ. యశమున్ వంశవిభూషణత్వమును విద్యాస్వాపతేయంబులున్
విశదానందముఁ గల్గువారిఁ గని గ్లానింబొంది లోఁగుందుచ
న్యశుభద్వేషులు పల్వురుందురు గదా యవ్వారు త్వత్సేవకుల్
వశులై యెట్టులనిన్నుఁ గాంచెదరు దేవా భావనారాయణా. ౪౪

మ. దినమున్ బత్రము చెప్పపాటు నసుఁబంక్తిన్ వ్రాసి పూరించు జీ
వనచారిత్రము నీవిమర్శనముఁ దెల్పం గోరి యర్పింతురీ
జను లంతంబునఁ బక్షపాతరహితస్వాంతంబునన్ నీవు తీ
ర్చినతీర్పే యనుబంధమై నిలుచుఁ బేర్మిన్ భావనారాయణా. ౪౫

మ. ప్రకృతిన్ బుష్పఫలావృతంబయిన భూభాగంబు దర్శించు కం
టికి నానందము నొందు కంటకితవాటిన్ జూడఁ గానోచు న
క్షికి సంతాపము నొందు సద్గుణవిరాజిన్ జూడ హర్షంబు పా
తకునిన్ జూడ నసహ్యమయ్యెగద పూతా భావనారాయణా. ౪౬

మ. జలబాష్పంబులు మేఘమై చినుకులై జాలై తటాకంబులై
లలితద్వీపవతీమతల్లులయి కల్పస్థాయులై యొప్పున
ట్టులు పుణ్యాత్ముల ధర్మవృత్తిగతు లెప్డున్ వర్ధమానంబులై
ప్రళయంబందునఁ గూడ వెల్గుఁ గద దేవా భావనారాయణా. ౪౭

శా. ధేనూత్తంసము సత్పరోపకృతి నెంతేఁ జేయు నంచెంచి యే
దానిం జూచి నమస్కరింతుయ పవిత్రం బంచుఁ బ్రా మెప్పుడున్
బ్రాణాపాయమె సేయునంచుఁ గద చంపన్ జూచెదర్ భేదమె
ద్దానన్ సజ్జనదుర్జనాళికి డెగాదా భావనారాయణా. ౪౮

మ. వరకాంతాకనకంబులన్ బ్రణుతదివ్యప్రాభవంబుల్గటా
యురిదీయంబడువానికేలయవి యాయుర్వృద్ధిచేకూర్చునే
నరజన్మంబును నుత్తమోత్తమమును నాకిచ్చినావైన నా
మరణాయాసముదీర్చునేయది మహాత్మా భావనారాయణా. ౪౯

మ. భవబాధల్ పదిసార్లు జంతునరగర్భశ్రేణిగన్నట్టినీ
కవచూర్ణంబెకదా! మఱిన్ దెలుపవేలా! దానినేనిచ్చలున్
భవదీర్ఘామయవైద్యుఁడీవెయని చెప్పన్వించు నాజన్మపుం
దెవులున్ బాపఁగనిన్నుఁగోరెదను నర్థిన్ భావనారాయణా. ౫౦

మ. నియతంబైన త్వదీయధర్మముల దేనిన్ మీఱినన్ బాపమున్
భయరోగంబునఁగాదె జ్ఞానులకుఁ బ్రాప్తంబౌను సారూప్యమా
రయ దీనిన్ వెలిజేయఁజూపితివి తార్కాణంబుపుర్వుల్ మహా
భయరోగంబున బంభరంబులకుఁ దేవా భావనారాయణా. ౫౧

మ. భువి ద్రవ్యార్థుఁడొకండు మంచిమణుసంబుల్ దాల్చు సద్వాంఛతో
వివిధక్షేమములర్థ్యయంత్రమును దెల్విన్ గట్టువిన్నాణము
త్సవతన్ జేదమఁజూపులీలఁ బలుకుల్ ఛందస్సునుంగైతనీ
స్తవముంగోరుచు నాకొసంగితివె యీశా భావనారాయణా. ౫౨

మ. రవితేజంబొకటైన నద్దములనీరంబందు సంపాతమై
మివులన్ దేజముఁదోపులీల నమలామేయప్రభావాఢ్యమౌ
భవదుద్యద్ఘనకాంతి స్వచ్ఛతమజీవశ్రేణిబింబించి ది
వ్యవికాసంబును వెల్లడించుఁగద దేవా భావనారాయణా. ౫౩

మ. తనపైవాని మనుష్యమాత్రుఁడని సందర్శింపసద్వస్త్రముల్
వినయంబున్ సమయంబవశ్యములగున్ విశ్వాధికారిన్ ఘనున్

నినుదర్శింపఁగ బాహ్యవేషములు తంత్రీముఖ్యముల్ గావు పా
వనచిత్తంబొకటేయవశ్యమగు దేవా భావనారాయణా. ౫౪

మ. అలఘుప్రాభవమూని నేర్పున భవిష్యత్కార్యముల్ తత్ఫలం
బులు మాబుద్ధికిదాఁచినాఁడ వవియే బోధ్యంబులౌనేని మే
ము లవంబున్ గృషిసేయనొల్లముగదా భూజాళికిన్ మాకు నా
వల భేదంబొకయింతలేదుగద దేవా భావనారాయణా. ౫౫

మ. తనవారున్ బెఱవారలంచు బహుధాతర్కించి వర్తించు నా
మనమెల్లప్పుడు బిడ్డలేగద తలంపన్ వారు నీకందఱున్
ఘనమాయాజననీప్రభావమున నేకత్వంబు భిన్నంబులై
కనుపట్టున్ సకలంబు నీకొకటెయౌఁగా భావనారాయణా ౫౬

మ. కణజంబందున ధాన్యముల్ గలజనుల్ క్షామంబుగీమంబునన్
గణుతిన్ జేయుదురే పరాత్పర! భవత్కల్యాణశృంగారస
ద్గుణభావార్జితపుణ్యలేశములు సంతోషించియానందమొం
దునరుం డైహికకష్టమెంచునె సుబంధూ భావనారాయణా. ౫౭

మ. మనమున్ సారథి మోహలోభమదకామక్రోధమాత్సర్య చ
క్రనియోగంబయి వాంఛనాఁబడు శతాంగంబెక్కి త్రైగుణ్యమున్
గుణముల్ బారులుదీర్చి యింద్రియములన్ గుఱ్ఱాల్ వడిన్ లాగఁదో
లును ధర్మానువులూడఁజూడఁడు కృపాళో భావనారాయణా. ౫౮

మ. అనలస్పృష్టగృహస్థుడైన ధన భార్యాపుత్రులన్ వీడుచున్
దనతాపోపశమంబుఁగోరి వెలికంతన్ వచ్చు భృత్తంబలెన్
ఘనదుఃఖావృతసంసృతిన్ దొఱఁగఁగాఁ గాంక్షించియుందున్న నీ
షణముల్ మూఁటిఁద్యజింపఁగోరెద రమేశా భావనారాయణా॥ ౫౯

మ. ఆపద్వర్గము నాఁగ నొప్పు భయదవ్యాఘ్రంపుగుంపుల్ మహా
తురతన్ ముక్తిధనంపుఁబేటికి నీఁ దోడ్తోఁ గావలిం బెట్టి నా
వరయన్ దానినిద్రుంచినంగద నరుండందున్ దదర్థంబు నీ
కరుణాసిన్ గొన నేనిఁ జెండు మృగధాకన్ భావనారాయణా. ౧౦

మ. పుడమిన్ స్వల్పవిభాగమేలు ప్రభువే పొందున్ మనఃక్లేశ మె
ప్పుడు; హద్దుల్ గనఁజాలనట్టి భువనంబుల్ లెక్కపద్నాల్గునే
లెడు దివ్యప్రభుఁడైన నీవుపడు హృత్క్లేశంబు వర్ణింప మం
దుఁడ నాకౌనె సతంబు నివ్వెఱను గందున్ భావనారాయణా॥ ౧౧

శా. నానాస్థావరజంగమంబులను నున్నావంచుఁ దెల్పంగ సు
జ్ఞానుల్ వేముఁ దురంగముల్ వృషభ మశ్వత్థంబు సర్పంబునున్
ధేనూత్తంసము నాదిగాఁ గలుగువానిన్ భక్తిమైనిచ్చలున్
ధ్యానాధిక్యతఁ బూజసేయుదురనంతా భావనారాయణా. ౧౨

మ. రవిభాసిల్లఁగ నెల్లజంతువులు కార్యవ్యాప్తిమైనుండినన్
రవినిం జెందవు తత్ఫలంబు లొకమైనన్ బంచకర్మేంద్రియా
ళి విశేషంబగు నాత్మసన్నిధిని హాళిన్ గర్మముల్ సల్పఁజే
రవుగా తత్ఫలితంబులాత్మ నఘదూరా భావనారాయణా. ౧౩

శా. నారీరత్నము రాజపుత్రిపతి ప్రాణప్రాయయంచెంచకే
కౌరవ్యుల్ సభలోన ద్రౌపదికి నల్కన్ మానభంగంబుగాఁ
జీరల్విప్పెడువేళ నాయబల హా శ్రీకృష్ణయంచేడ్వఁగా
ధారాపాతముగాఁగ వల్వలిడలేదా భావనారాయణా. ౧౪

మ. వటుప్రాయంబునఁ దోఁ బఠించితిని నన్ వాత్సల్యతన్ బ్రోచునం
చటుకుల్ గానుకగాఁ గుచేలముని నీకర్పింపఁ బేరానతోఁ

బటుసౌహార్దగుణంబు భాసిలఁగ నాపాలున్ ప్రసాదించి యు
త్కటదారిద్ర్యముఁ బాపవే విబుధవంద్యా భావనారాయణా. ౧౫

శా. నాతిన్ బూతనహల్య దుష్టయని లోనన్ గౌతముం డెంచి య
ఖ్యాతిన్ బెన్ శిలగా శపించి యటుపైఁ గానత్పాదద్వయీ
భూతిన్ నాతిఁగ మారదంచు నుడువన్ మూర్ఛిల్లి రాయైన యా
నాతిన్ నాతిఁగఁ జేయవే విబుధవంద్యా భావనారాయణా. ౧౬

మ. అపరూపంబసకృద్విలాసము నమేయంబౌ జగన్మోహినీ
చపలాక్ష్యాకృతిఁ దాల్చి నివ్వెఱఁ బలాశశ్రేణి మున్గంగ న
త్కృప నింద్రాదులకున్ సుధాశనముఁ దృప్తిం గూర్చి దైత్యాళికిన్
విపులార్తిన్ ఘటియింపఁ జేయవె కృపాబ్ధీ భావనారాయణా. ౧౭

శా. వేదప్రాపకముల్ బరోపకృతి గర్విష్ఠారిసంహారమ
ర్యాదన్ స్వాశ్రితపాలనంబు విబుధాహ్లాదంబు పిత్రార్చనల్
సోదర్యాప్తియు శౌర్యమున్ విరతిఁ ద్వత్సూనుల్ రహిన్నేర్వఁగా
నో దేవా యవతారధారివయినావో భావనారాయణా. ౧౮

శా. సేవావృత్తియె యాదిఁ గష్టమటుపై సేవ్యుండు సంతుష్ట్యుఁడై
భావంబుల్ వెలిఁబుచ్చకున్న మఱియున్ భారంబె గాదొక్కయే
త్రోవన్ బోయిన నేమిచిక్కు యటునన్ దుల్యుండు నీకందునన్
దేవా లేఁడనినిన్నుఁ గొల్తు నఘభేదీ భావనారాయణా. ౧౯

శా. ధారాళంబుగ నీదుభక్తుఁడని యాత్మన్ దోచ నేనిన్ నిజో
దారత్వంబుఁ దలంప కార్తివనధిన్ దాటింతువయ్యారె దు
ర్వారంబైన రణాంగణంబునను నాపార్థుండు నిర్వేదఁగా
సారథ్యంబును జేయలేదె పరమేశా భావనారాయణా. ౨౦

శా. అర్ధాంగిన్ వరసాధ్వి జానకిని మాయావేషతన్ గొన్న ప్ర
త్యర్థిన్ గొల్పినతమ్ముఁ డెంచనక నిర్వ్యాజంబున న్వానిదౌ
స్వార్థత్యాగితనున్ విభీషణుని నాప్తశ్రేణిలోఁ జేర్చి నీ
వర్థిప్రాణములిచ్చి ప్రోవవె మహాత్మా భావనారాయణా. ౨౧

మ. తీతులాస్వాదనబుద్ధిమై ఘనరసాలాగ్రంబునం జేరి మూ
ఖతముండంచుఁ ఫలంబులం దినక శాఖాక్రీడ చేఁదా నధః
పతనంబొందెడు లీల భవ్య నరజన్మంబొంది గర్వించు నా
కతలం దేగతియే మొకావవె మహాత్మా భావనారాయణా. ౨౨

మ. తనకుం దుర్బలతి లేఁడటంచెగసి యంతర్వ్యాప్తి మృద్భక్షణా
ధీనియాజ్ఞా జాయమ్ గోర్కి తీర్చుతమిఁ బృథ్వింజాపఁగాఁ జుట్టి దా
స్త్యనిధానున్ దనుజాగ్రగణ్యుని హిరణ్యాక్షున్ వరాహాంబవై
జను లెల్లన్ గొనియాడఁ ద్రుంపవె మహేశా భావనారాయణా. ౨3

మ. హరినీ వైవమె స్తంభమందుఁగలఁడే యాతండు చూపింపుమం
చరికృత్యంబున హేమకశ్యపుఁడు ప్రహ్లాదున్ సుతున్ జెండఁగా
నరసింహాకృతిఁ దాల్చి స్తంభమున నున్నానంచు నావఁ దశౌ
ర్యరసంబుల్ మొలిపించి త్రుంపవె యరిన్ హా భావనారాయణా. ౨౪

మ. జనకాజ్ఞన్ దలఁదాల్చి లక్ష్మణమహీజాతాతృతీయుండవై
వనముల్ సేరుట వించు జానకిపయిన్ వాల్లభ్యమున్ బొంది మా
యను నాసాధ్విని గొన్నయట్టి దశమస్తాలంకృతున్ రావణున్
వనధిన్ గట్టి వధింపవే రఘుకులాబ్జా భావనారాయణా. ౨౫

మ. బలగర్వాయతతేజుఁడౌ బలిసుపర్వశ్రేష్ఠునిం ద్రుంచుమహో
త్కలికన్ నాకమునుండి తోల నదితీగర్భంబునన్ వామనా

ఖ్యలసద్రూపముఁ దాల్చి యాదనుజు యాగంబందుఁ బాదత్రయీ
స్థలమున్ గోరి యడంపవే బలిని నీళాభావనారాయణా॥ ౨౬

మ॥ అరవిందోదరుప్రాపకంబునను శ్రుత్యాచారులై తారకా
సురపుత్రత్రయమున్ సురేశుపయి నీసున్ బూని బాధింపఁగా
వరబౌద్ధాకృతిఁ దాల్చి వేదచయమప్రామాణ్యమంచున్ మహో
ద్ధురతన్ నేరిపి వారిఁగూల్పవె సుబంధూ భావనారాయణా॥ ౨౭

మ॥ తనమాయామతి సోమకాసురుఁడు వేదంబుల్ హతానందునొ
ద్దను జౌర్యంబున నుగ్రహించి వెసఁ బాతాళంబునన్ దాఁచుటల్
విని మత్స్యాకృతివై చు నీవసురునిన్ వేధించి వేదంబులన్
ఘనతన్ బ్రహ్మకొసంగి కావవె యనంతా భావనారాయణా॥ ౨౮

మ॥ సురలున్ దానవులున్ సుధాబ్ధి ఘటమచ్చోఁ గుండలీరజ్జుచేన్
దఱువన్ మంథర మంథసాధనమునన్ బ్రావిర్భవంబైన ఘో
గరవశ్రేణి శజాండముఁ గుతరిఁ గూర్మంబౌచు నీవంత మం
థరభారంబువహించి ప్రోవవె మహాత్మా భావనారాయణా॥ ౨౯

మ॥ గరువం బెక్కిన పాపభూపతుల శిక్షాపాత్రులం జేయఁగా
దరుణంబంచను భాగవృండవయి చేతన్ గొడ్డలిన్ బూని నీ
విరువైయొక్కటతిన్ నృపాలఖలులన్ హింసించి తద్రక్తని
ర్ఝరముల్ భూసతికీవె తర్పణముగా సద్భావనారాయణా॥ ౩౦

మ॥ చిఱునవ్వుల్ దొలుకాడ మోముపయి గజ్జెల్ కాళ్ళఘల్లుల్లనన్
ముఱువున్ జూపి యశోదకున్ వ్రజసతీపుష్పాస్త్రతన్ దాల్చియే
డ్తెఱఁ గంసాదిమహోగ్రరాక్షసుల ధాటిన్ గూల్చి శిష్టాళి హె
చ్చరికన్ బ్రోవవె రాధికారమణ కృష్ణా భావనారాయణా॥ ౩౧

మ॥ కలి రాజ్యాంతమునాడుఁబుట్టి మతసాంకర్యంబులన్ జూచి భూ
స్థలిఁ దత్కారకులైన దుష్టుల వినాశంబొంద భూదేవవ
త్కులమందున్ జనియించి యశ్వమణిఁదోడ్తో నెక్కి శాతాసిచేన్
బొలియింపన్ గలవండ్రు కల్కియయి జ్ఞానుల్ భావనారాయణా॥ ౭౨

మ॥ కరినాథుండు పిపాసచేతఁ గమలాగారంబునుంజేరి య
క్కరనందున్ జరణంబుఁ బెట్ట ఘననక్రంబొందు దానిన్ మహో
ద్ధురతన్ బట్టఁగఁ గుయ్యొ మొఱ్ఱోయని యెంతో నిన్నుఁ బ్రార్థింప స
త్వరనేతెంచి గజేంద్రుఁ బ్రోచితివి మహాత్మా భావనారాయణా॥ ౭౩

మ॥ వరణింపప్పినశత్రుఁడైన మదిఁబశ్చాత్తాపమున్ బొంది నీ
శరణంబన్న ననుగ్రహింతువుగదా శాబాసు! సీతాపతిన్
స్మరతీవ్రత్వము చేతగానక దురిచ్ఛన్ గోరు కాకాసురున్
శరణార్థిన్ గరుణింపలేదె పరమేశా భావనారాయణా॥ ౭౪

శా॥ నీకారుణ్యముఁ గోరి నీవిధుల నెంతేఁ జేయుఁ వాఁ డాప్తుఁడ
వైఁ కావాప్తిని నిన్నుఁ దూఱు జడుఁడయ్యా నీకుశత్రుండుగా
యైకాగ్రుండగుటన్ సురారిజుఁడు ప్రహ్లాదుండు నీభక్తుఁడ
స్తోకక్రూరుఁడు వానితండ్రి యరికాదో భావనారాయణా॥ ౭౫

శా॥ ఓకల్యాణగుణార్ణపేటి! సుకృతీ! యోనిత్యసత్యాకృతీ!
యోకారుణ్యమహాపయోధి! వరదా! యోభక్తరక్షామణీ!
యోకాలుష్యవనాగ్నిహోత్ర! యమలా! యోరాజరాజేశ్వరా!
యోకంసాదివిరోధిశిక్షణచణా! యోభావనారాయణా॥ ౭౬

శా॥ కేలున్మోడ్చెద నీకుదాతకును ముక్తిద్రవ్యసంధాతకున్
లోలద్దివ్యకృపాకటాక్షునకుఁ గల్లోలోపమార్తివ్రజా

భీలారిప్తభవాబ్ధినాశకును నాభీరాంగనానేతకున్
లీలామానుషవేషధారికిని దండ్రీ భావనారాయణా॥ ౭౭

మ॥ ఇఁకనీయైహికబాధలంబడుచు నేనెన్నాళ్లనీకన్నదో
యిక దూరంబుగనుండఁగావలయుఁ దండ్రీ యార్తరక్షుండవన్
బ్రకటఖ్యాతినిఁబొందినాఁడవు ననున్ బాటింపవేనిన్ మహా
త్మకయద్దానికి హానిగల్గుననుకొమ్మా భావనారాయణా॥ ౭౮

మ॥ తనజ్ఞాత్యాప్తగురూత్కరంబుననిలోఁ దాఁగూల్పసందేహమున్
గొని తెల్లంబడియున్న పార్థునకు సంకోచంబునుమ్మాన్పఁగా
ఘనవైరాగ్యము వర్ణధర్మవిధులన్ జ్ఞానంబునున్ నేర్పియో
యనఘా! గీతలుపన్యసింపవె మహాత్మా! భావనారాయణా॥ ౭౯

మ॥ కురువంశంబు సమూలకంబుగ మహింగూలంగ నాద్రౌణిని
ర్భరకోపంబున బాణమేయుతరి శాపప్రాప్తులై పాండవుల్
కరుణింపన్నను వేడ నాశ్రితుఁకుల్లాసంబుఁ గల్పింప ను
త్తరగర్భస్థుఁ బరీక్షితున్ మనుపలేదా భావనారాయణా॥ ౮౦

మ॥ జడులాత్మన్ నినుఁగాంచనోపుదురె సాక్షాత్కారమీవిచ్చినన్
బుడమిన్ స్వోదరపూరణంబునకె యెందున్ వాడుగా నిల్లుటన్
నడినిన్ బాండవరాయభారివగుచున్ సందర్శనంబీయ మూ
ర్ఖుఁడు దుర్యోధనుఁడాత్మనిన్ దలఁచెనొక్కో భావనారాయణా॥ ౮౧

మ॥ పటునిద్రారతుఁడైనయర్భకుఁడు స్వప్నంబందునుద్యద్విషో
త్కటమహాసర్పముఁ గాంచి యులికిపడి కేకల్వెట్టియమ్మాయలం
చటు పైఁదల్లినిఁబిల్చులీల ఘనమాయామోహ సంసారలం
పటుఁడౌ నేనినుఁ బిల్తు బాధగనుపింపన్ భావనారాయణా॥ ౮౨

మ॥ సకలశ్రోతవు సర్వసాక్షివి లసత్సత్యామరూపుండవై
యకలంకా కనుమాటుగొందువుగదా యాగూఢుగోవిందసా
ఖ్యుఁడా మామనృపోక్తికిన్ వగచి సాక్ష్యంబీయనిన్వేఁడగాఁ
బ్రకటోక్తిన్ నిజమున్ వచింపవె యుదారా భావనారాయణా॥ ౯౩

మ॥ తలయన్ గాంచిన భాగినేయునకునై తథ్యంబొప్పఁగానిత్తునం
చని గంగానదిలోనమున్గి భవదభ్యర్ణంబునంబల్కఁగా
వెనుకన్ కేశవభట్టుపుత్రిఁగని గోవిందుండు నాకవ్వతో
నెనయే యీయనటన్న నీవొసఁగవే దేవా భావనారాయణా॥ ౯౪

మ॥ శివుఁడే విష్ణువు విష్ణువే శివుఁడు దృష్టిన్ హెచ్చుతగ్గింతయున్
దవులంగూడదటన్న ప్రాఁబలుకు సిద్ధాంతంబుగాఁ జేయ నా
శివునిన్ సుందరరాజ్యలక్ష్మిఁగొని కాశిన్వీడియేతెంచి మా
భవముల్బాపఁగ నీడఁజేరితివె దేవా భావనారాయణా॥ ౯౫

మ॥ తనువుల్నిత్యముగావు నీమృదుపదధ్యానంబె శశ్వత్సుఖం
బును నాకున్ దయసేయునంచు మదిఁ బ్రాపున్ గోరియర్పించితిన్
ఘనభక్తిన్ శతపుష్పమాలిక భవత్కంఠంబునన్ బ్రేమనా
యినతారాబ్జముగాధరింపవె కృపాబ్ధీ భావనారాయణా॥ ౯౬

మ॥ తలిదండ్రు ల్సతిసోదరు ల్సుతులు నా పౌత్రవ్రాతమున్ బాంధవుల్
కలకాలంబు భవత్పదాబ్జయుగమున్ గాఢంబుగాహృత్పథ
స్థలిఁ బూజింపఁగఁజేసి యైహికదురిచ్ఛావల్లులన్ ద్రెంపియా
వల సాయుజ్యముఁగూర్పవే కరుణ దేవా భావనారాయణా॥ ౯౭

మ॥ వరసాధారణనామవత్సరములన్ వైశాఖశుక్లంపుభా
స్కరవారంబుల సప్తమీతిథి భవత్కల్యాణపద్యంబులీ

సరణిన్ భక్తిముగించినాఁడఁగొని దోషంబున్న మన్నింపవే
తురగావంశజ వేంకటాచల సుబంధూ భావనారాయణా॥

శా॥ ఔరా కాశియదేడ యీజనపదంబౌ స్వర్ణకాప్రాంతఘో
రారణ్యంబు లవేడ జహ్నుతనయోద్యన్మజ్జనంబేడ సు
ల్యారంధ్రంబగు తుంగభద్రజలసౌఖ్యంబేడ కష్టించియీ
దారిన్ ద్రొక్కుట భక్తుఁ బ్రోచుటకెగాదా భావనారాయణా॥ ౯౯

మ॥ నిరతానందకసద్భవత్పదలసన్నీరేజయుగ్మంబునే
స్మరియింపన్ గరుణింపవయ్య వితతాశాపాశముల్ద్రెంపినీ
పరిచర్యన్ మతినిల్పవయ్య మరణాపద్వేదనన్మాన్పి శ్రీ
హరి కైవల్యమొసంగవయ్య పరమాత్మా భావనారాయణా॥ ౧౦౦

మ॥ మతిసెట్టుల్లలపోసినాఁడవొ మహాత్మా యన్యుఁడన్ గాను నీ
హితమున్ నాకెఱిఁగింపవచ్చునను ప్రేమన్ జూడఁగావచ్చునీ
స్తుతికిన్ గ్రొత్తను గానుజూమ్మి గతమందున్ భక్తరక్షామణీ
శతకంబున్ రచియింపఁ గైకొనవె యీశా భావనారాయణా॥ ౧౦౧

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

కీర్తనలు.

(1) కల్యాణి - అటతాళము.

నారాయణునిఁగనరే । పొన్నూరిభావ । నారాయణునిఁగనరే॥

రారాజమకుటవి। రాజమానదివ్య। రత్నభాసితపద। రాజీవుఁడైనట్టి॥ నా॥

సారవిహీనసం। సారమునందుఁ। జరియించువారెల్లరు॥

సారతమజ్ఞాన। సంపాదనారతిఁ। దీరిచిమోక్ష। ధారుఁడైనయట్టి॥ ౧॥

నేరములేమున్నను। నన్నిటిపరి। హారముఁదాఁజేయును॥

క్రూరులవిజ్ఞాన। దూరులదురితా। చారులగుపథసం। చారులక్షమియించు॥ నా॥ ౨

జగదేకమోహనుఁడు। సుందరతమ। ఖగరాజవాహనుఁడు

నిగమాంతవేద్యుఁడు। నిత్యుఁడనవద్యుఁడు। సుగుణాకరుఁడుదివ్య। శోభితాంగుఁడునైన॥ నారా॥ ౩

సామగానలోలుఁడు। కృపాళుఁడు। సంతోషశీలుఁడు। సర్వజ్ఞుఁడాద్యుఁడు। చారుసుందరవల్లీ। రాజ్యలక్ష్మీశుఁడు॥ నారా॥ ౪

(2) శ్రీరాగము - చాపుతాళము.

సేవింపరారే- నారాయణు- భావింపరారే

శ్రీవిశ్వేశునిశుద్ధ- చిన్మయమూర్తిని॥ సేవిం॥ ౧

భావజజనకుని- భక్తరక్షకుని-

పావనచరితుని- బహుళావతారుని- భావనారాయణు - భవభయమారణు- పానువలుగఁజేయ- బ్రార్థించుకొఱకు॥ సేవిం॥ ౨

ఆశలఁదెగఁగోసి- యరిషడ్వర్గముఁరోసి- యీశునిపదనూని- యీషణములమాని- ధీశాలులగుచును - క్తిశ్రీఁబడయుటకు - నాసించినిత్యము - నామహామహుని॥ సేవిం॥ 3

అతఁడేసర్వజ్ఞుఁడు- అతఁడేసర్వసాక్షి- అతఁడేసర్వశక్తి - అతఁడేసర్వంబును- అతఁడుగానిదొకటి- యెవనిలేదంచును- మతిఁబెంచియతని- నవ్యసత్కృతి గావించి॥ సేవిం॥ ౪

మనపాపములఁదూల్చి- మన్నించునాతఁడు- తనునాశ్రయించిన- జనుల నుపేడఁడు- కనకాంబరధారి ఘనుఁడునిర్మలుఁడతని - నిన్బ్రార్థించుట - మనపని యనినమ్ముచు॥ సేవిం॥ ౫

(3) బేహాగ్ - ఆదితాళము.

ననుఁబ్రోవవేలా-, నతజనపాలా॥ నను॥

అనయమునీపద వనజములర్చించు॥ నను॥

పాపుఁడ గోపుఁడఁ బరమదుర్మార్గుఁడఁ గాపాడవేయని కాళ్ళనుఁ బ్రాలిన॥ నను॥

ప్రహ్లాదనారదవ్యాసాంబరీషుల- నాహ్లాదమునఁబ్రోచినావని వేడఁగ॥ నను॥

ఎక్కడవిన్నను దిక్కునీవేయని- నొక్కి-పల్కఁగ నీమక్కువఁగోరితి॥ న

గూనిగోవిందుఁడుకొనియాడిపిల్వఁగ వానిఁబ్రోచుటకు వచ్చితివనివేడ॥న॥

ముక్తిదానచణా-పూజితచరణా-భక్తపరాయణా భావనారాయణా॥

(4) కాంభోజి - మిశ్రగతి.

చారుశారదచంద్రికాకీర్తి। దళితాఖిల సుజనార్తి॥ చారు॥

సారసాక్షివిశాలహృదయ । యసారసంసరణాబ్ధితారక । మారకోటిసమానదివ్యశ। రీరకరుణాసారధీరా॥ చారు

రాజపూజితపాదసత్క్రమలా। రవికోటిసన్నుత। తేజమంగళవిగ్రహోజ్జ్వ మలా। భ్రాజమానగుణాలవాల విరాజితైకకృపాంబుధీని। ర్వ్యాజభక్తసురాగ చరణ సరోజములమదిభక్తిఁగొల్చెద॥ చారు

అన్నిటినినీపొట్టనుంచుకొనీ। సతతానురాగత నెన్నివిధములనోభరించు కొని। చిన్నతనమనుమాటలేక ప్రసన్నహృదయుఁడవై చరించెదు। నన్నుతాం గా చీమమొదలగు చిన్నజంతువులందునైనను॥ చారు

ఘోరదైత్యతిమిరమార్తాండా। పరిరక్షితాఖిల భూరిస్థావరజంగమాజాం డా। సూరిసన్నుతభక్తనేత్ర చకోరచంద్రపురాణపూరుష। భారమానను బ్రోచుటకుఁ గన్నారఁజూపుము నీస్వరూపము॥ చారు

కందమూలఫలానిలాహృతులై। నిరతంబునినుగో। వింద మాధవయంచు నానతులై। యెందునున్నావంచువనముల యందుఁజేరివిరాగులైముని। బృంద ములెవ్వదుకంగ బ్రహ్మానందపదవినొసంగిబ్రోవవె॥ చారు

కావరంబునఁగన్నుగానకయ। యెటుత్రిప్పినంజెడు శ్రోత్రములందున బుద్ధి మానకయ। భావిగతెనిరసించిపాపపు భావిలోఁబడియీదులాడుచు లేవలేకా సించునామతి। భావనారాయణాభవత్కృప॥ చారు

(5) పూరికళ్యాణి - చాపుతాళము.

దిక్కెవరుమమ్ముఁబ్రోవ దీనుల నజ్ఞానమతుల॥

అక్కఱతోనీవుమమ్ము నాదరింపకున్న॥ ది।

పాపంబులఁబాఱఁదోలి పరమపదమొసంగుడంచు। నాపేక్షనున్న య ట్టి యజ్ఞాలకునునీవుగాక॥ ది॥

ఆనయంబునజీవరాసు లన్నియుఁబెలుగంగఁజూచి కనుచాటుగ నున్న యట్టి మునివంద్యుఁడవీవుగాక॥ ది॥

నిరతంబునునీదుపాద నీరజములఁగొల్చినీదు కరుణనుబ్రాపింపఁగోరు నరు లకునీవెగతి గాక॥ ది॥

ధారాధరనీలదేహ దానవసంహారభావ। నారయణాయచ్యుతాయ। నాధనాథనీవెగాక॥ ది॥

(6) కాంభోది - త్రిపుటతాళము

ఎఱిఁగినదొగవనియేమునతిసేయ నిరసించుటిదితగునా॥ తండ్రీ॥

ధరమాకెల్లరకును దండ్రియుదైవము గురుఁడునీవేయని కొల్చెదభారమా॥ ఎ

పిలిచినకొలఁదిని బెడమొగముపెట్టు పెద్దలకిదినాయమా। కలిమిగలదురా జ్య గరిమగలదటంచుఁ జాలుకననేసెదవా మముఁద్రోసెదవా॥ ఎఱి

నిన్నునమ్మినవారి నీటముంచుటనీకు। సన్నుతియనుపించునా। కన్నకొ డుకులఁదండ్రి కడగండ్లఁబెట్టుట। యెన్నడైనవింటిమా। ధర్మగంటిమా॥ ఎఱి॥

ఆపద్బాంధవుఁడన్న యధికవిఖ్యాతిని నందియుంటివిగాదా। తాపార్తు లైనీదు తనయులుప్రార్థింప। ప్రాపుజూపకుందువా। పొమ్మందువా॥ ఎఱి॥

తప్పుఁజేసినవారు దయఁగోరుచుండఁగ। ముప్పుఁబాపఁగరాదా। ఎప్పు డుమాకింక నీబాధతప్పుట। గొప్పవాఁడవుగాదా। మాతోవాదా॥ ఎఱి॥

చింతలఁబాపినీ చెంతఁజేర్చుటకు శ్రీకాంతావేళగాదా। పంత మేలమా భావనారాయణ। యంతరమునుజూడవా। కాపాడవా॥ ఎఱి

(7)

ఎంతనిపలికెద చింతఁబాపఁగ శ్రీ। కాంతుఁడనీతో పంతమనాతో॥ ఎంత

కాంతుఁడనీవుసా। మంతుఁడవీవెభగ వంతుఁడవీవెనా। కంతయునీవె॥ చెంతఁజేర్చుటకునీ। వంతైయున్నది। వంతమాన్పవభ్యంతరమెంచకు॥ ఎం

ఆపత్తారక అఘుచయమారక। ప్రాపుగానీవె భక్తనికారక॥ ఎంత॥

END OF
TITLE